క్లుప్తంగా

ధ్వజ స్తంభ ప్రతిష్టకు విరాళం



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: మండలంలోని కొంగనపల్లిలో శివాలయం ఎదుట ధ్వజ స్తంభ ప్రతిష్టకు మంగళవారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మంగళవారం రూ.50 వేల విరాళం అందజేశారు. అడిగిన ఆర్థికసాయం చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంత జీవనం సాగించాలి

గార్లదిన్నె: ప్రజలు ప్రశాంత జీవనం సాగించాలని ఎస్‌ఐ మహమ్మద్‌గౌస్ సూచించారు. మంగళవారం ఎస్‌ఐ మాట్లాడుతూ త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా అనవసరంగా, చిన్నచిన్న తగాదా లకు ఘర్షణ పడి కేసులు నమోదు చేసుకోవద్దన్నారు. శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

గుత్తి: దూదేకుల కులస్తులను కులం పేరుతో దూషిస్తే శిక్ష తప్పదని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో నూర్ బాషా (దూదేకుల) సంఘం నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ స్వగృహంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, లాయర్ నూర్ మహ్మద్‌తో కలసి చైర్‌పర్సన్ మాట్లాడారు. దూదేకులను కులం పేరుతో దూషిస్తే చట్ట ప్రకారం శిక్షిస్తామని ఉత్తర్వులు జారీ చేయడంతో సీఎం జగన్‌కు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో నూర్ బాషా సంఘం నాయకులు షఫీ, వెల్డింగ్ రవూఫ్, మునావర్, షరీఫ్, కుళ్లాయి, టైలర్ షెక్షావలి, బాషా, సలీం, నూర్ బాషా పాల్గొన్నారు.

టెంకాయల విక్రయ హక్కుకు రేపు వేలం

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో టెంకాయల విక్రయ హక్కు కోసం వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ బాబు తెలిపారు. మంగళవారం ఈఓ మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర దేవ స్థానంలో 11 నెలలు టెంకాయలు విక్రయించుకునే హక్కు కోసం గురువారం ఉదయం 11 గంటలకు గ్రామంలోని యల్లమ్మ కట్ట వద్ద బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.5,000 డిపాజిట్ చెల్లించాలన్నారు.

గతి శక్తి కార్గో టెర్మినల్ ప్రారంభోత్సవం



టెర్మినల్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: మండలంలోని నక్కనదొడ్డి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిపోలో మంగళవారం గతి శక్తి కార్గో సౌత్ టెర్మినల్‌ను ఘనంగా ప్రారంభించారు. నక్కనదొడ్డి రైల్వే స్టేషన్ నుంచి ఐఓసీ డిపోలోకి ఇంధనాన్ని రవాణా చేసే క్రమంలో భాగంగా గతి శక్తి కార్గో టెర్మినల్ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. ఐఓసీలో ఏర్పాటు చేసిన టర్మినల్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారి అంకిరెడ్డి, సీనియర్ డీఈఎన్ కోఆర్డినేషన్ నవీన్ కుమార్, ఐఓసీ చీఫ్ డిపో మేనేజర్ నవీన్ కుమార్, సీనియర్ మేనేజర్ ప్రసాద్ తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, ఐఓసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వసంతోత్సవం



తాడిపత్రి అర్బన్: బుగ్గ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పదో రోజు మంగళవారం ఉదయం ఆలయంలో వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి ఆదిదంపతులు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

హుండీ కానుకల లెక్కింపు



కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

తాడిపత్రి అర్బన్: చింతల వెంకటరమణ స్వామి ఆలయం హుండీలో కానుకలను మంగళవారం లెక్కించారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జె.లక్ష్మీనారాయణ, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. 2022 డిసెంబర్ 12 నుంచి ఈ ఏడాది మార్చి 12 వరకూ కానుకలను లెక్కించగా రూ.17,28,408 ఆదాయం వచ్చినట్లు ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

గుంతకల్లుటౌన్/శింగనమల/తాడిపత్రి రూరల్/గుత్తి/పెద్దవడుగూరు /పామిడి/: రాష్ట్రంలో నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు కావాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలన్నా మరోసారి సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం గుంతకల్లులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే వైవీఆర్ ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన వైఎస్సార్‌సీపీ ప్రజలందరి దీవెనలు, కార్యకర్తల సహకారంతో దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేసి వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం బైక్ ర్యాలీగా వెళ్లి మెయిన్‌రోడ్డులో ఉన్న వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, మాజీ చైర్మన్ రామలింగప్ప, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, కౌన్సిలర్లు కేవీ నాగరత్నమ్మ, విద్యారాణి, చాముండేశ్వరి, మెహరున్నీసా, కుమారి, నీలావతి, దర్గాచెన్నమ్మ, రవీంద్ర, లింగన్న, సుమో బాషా, కోఆప్షన్ సభ్యులు ఫ్లయింగ్‌మాబూ, నూర్‌నిజామి, వార్డు ఇన్‌చార్జ్‌లు మాచర్ల శివ, వీరేష్, యూనస్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిపత్రి, శింగనమల, గుత్తి, పెద్దవడుగూరు, పామిడిలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోతవ్సవం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.



గుంతకల్లులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



శింగనమలలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



గుత్తిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెద్దవడుగూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నేతలు



పామిడిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ దృశ్యం



తాడిపత్రిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తనయుడు సాయిప్రతాప్‌రెడ్డి

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

యాడికి: మండలంలోని వేములపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వేములపాడు గ్రామ సమీపంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సాంబశివుడు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు కల్యాణ్‌కు చెందిన తోటలో నిర్వహించిన కార్యక్రమంలో కల్యాణ్, రంగనాయకులు, నాగేష్, లింగేశ్వర్, రాజేష్, ప్రసాద్, బద్రీ, కుళ్లాయప్ప, రసూల్, రజాక్‌తో పాటు 40 మందికి హర్షవర్ధన్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలారమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, రసూల్ , అమర్ నాథరెడ్డి, రమానందరెడ్డి, వెంకటరంగారెడ్డి, టీవీ ప్రసాద్, రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

యాడికి: నవరత్నాల సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆస్పత్రి కాలనీలో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపీటీసీలు నాగమణి, అవుకు నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు. భోగాతి బ్రహ్మానందరెడ్డి, కంబగిరి, నబీరసూల్, సచివాలయాల కన్వీనర్ శివ ప్రసాద్, శంకర్, సుబ్బారెడ్డి, బాలపెద్దయ్య గుర్రాల కంబగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవాగఢ్‌లో ‘భోగ్ భండార్’



ట్రస్టు సభ్యులను సన్మానిస్తున్న బంజారాలు

గుత్తి రూరల్: మండలంలోని సేవాగఢ్‌లో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మంగళవారం భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలు విజయవంతం కావడంతో.. ట్రస్టు ఆధ్వర్యంలో ఏటాలాగే భోగ్ భండార్ కార్యక్రమం చేపట్టారు. ప్రధాన అర్చకుడు మారుతీప్రసాద్ ఆధ్వర్యంలో మాతా జగదాంబకు ప్రత్యేక పూజలు , అభిషేకం, ఆకుపూజ, హోమాలు నిర్వహించారు. జయంత్యుత్సవాలను విజయవంతం చేసిన ట్రస్టు అధ్యక్ష, ఉపాధ్యక్షుడు జగన్నాథరావు, కేశవనాయక్‌ను బంజారాలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, కోశాధికారి బాలనాయక్, సభ్యులు ఠాగూర్ నాయక్, రామచంద్రనాయక్ పాల్గొన్నారు.

గర్భిణుల్లో రక్తహీనతను నివారించండి

గుత్తి రూరల్: గర్భిణులు రక్తహీనతకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ కార్యాలయ డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి గోవిందు గౌడ్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని బేతాపల్లి పీహెచ్‌సీని ఎంఐఎస్ జరీనాబేగం, పీహెచ్ఎం హేమలతతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ, సచివాలయ ఏఎన్ఎంల రికార్డులు, గర్భిణుల రికార్డులను కూడా వారు పరిశీలించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు హెచ్‌బీ, రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ బడ్జెట్ రూ.102.41 కోట్లు



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం

తాడిపత్రిరూరల్ : ఊహించినట్టే తాడిపత్రి మున్సిపల్ బడ్జెట్ సమావేశం వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం అధ్యక్షతన జరిగింది. అంతకుముందు చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి తన చాంబర్‌లో టీడీపీ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. బడ్జెట్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారని అధికారులు, కౌన్సిలర్లు భావించారు. కానీ చివరి క్షణంలో ఆయన స్థానంలో వైస్‌ఛైర్మన్ అబ్దుల్ రహీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధికారులు 2024-25కు తాడిపత్రి మున్సిపల్ బడ్జెట్ రూ.102.41 కోట్లుగా ప్రవేశపెట్టారు. గత ఏడాది రూ.29.76 కోట్ల ముగింపు నిల్వను కలుపుకుని దాదాపు రూ, 90.11కోట్లుగా ఉంది. ఈ ఏడాది ముగింపు నిల్వ దాదాపు రూ, 31.19 కోట్లను కలుపుకొని రూ, 102.41 కోట్లుగా అంచనా వేస్తూ రూపొందించిన బడ్జెట్‌ను కౌన్సిల్‌లో ఆమోదానికి ఉంచారు. ఏకగ్రీవ తీర్మానంతో బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది. కాగా చాంబర్‌లో ఉండి కూడా చైర్మన్ సమావేశానికి రాకపోవడం పలువురిని ఆశ్చర్యపరిచింది. బడ్జెట్ సమావేశం అరగంటలోపు ముగియడం పలు విమర్శలకు తావిస్తోంది.

కమిషనర్‌పై ఎమ్మెల్యే పెద్దారెడ్డి సీరియస్

బడ్జెట్ సమావేశంలో పలు విమర్శలు చేస్తూ ముద్రించిన కరపత్రాల పంపిణీ ఉదంతం పలు విమర్శలకు దారితీస్తోంది. రెండు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు, కమిషనర్ రామ్మోహన్‌రావు, ఆయా శాఖల అధికారులు చూస్తూ ఉండగానే ఒక పార్టీకి చెందిన వారు కరపత్రాలను మున్సిపల్ ఉద్యోగి చేత పంపిణీ చేయించారు. విషయం ఎమ్మెల్యే పెద్దారెడ్డికి తెలియడంతో కమిషనర్‌కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. కరపత్రాల పంపిణీకి సంబంధించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’.. పేదలకు వరం



రామరాజుపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి

పామిడి: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజల ఆరోగ్యం మరింత పదిలమని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, సర్పంచ్ డీసీ ముత్యాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామరాజుపల్లి ఎంపీయూపీ స్కూల్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో వారు మాట్లాడారు. అనంతరం ఎద్దులపల్లి ప్రాథమిక వైద్యాధికారి వి.సుధాకర్, వైద్యులు ఉదయార్క, వెంకటరమణ, నితిన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 508 మందికి వివిధ వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు శ్రీవాణి, హిమబిందు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పంటల సాగులో మెలకువలు తప్పనిసరి

బుక్కరాయసముద్రం: రైతులు పంటల సాగులో మెలకువలు తప్ప సరిగా పాటించాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీ శైలజ సూచించారు. మంగళవారం మండలంలోని వడియంపేట గ్రామంలో బోరు బావుల కిందద సాగు చేసిన పంటలను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రైతులు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు, ఆకు మాడు తెగులు ఉందన్నారు. నివారణకు కొరాజిన్, రెనాక్సిఫర్ 60 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం వివిధ పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, రైతులు పాటించాల్సిన సూచనలను వివిరంచారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీనివాసులు, ఏఈఓ ప్రసాద్, వ్యవసాయ గ్రామ సహాయకుడు శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన సైకోలను శిక్షించండి



ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: తెనాలిలోని బీసీ వర్గానికి చెందిన గీతాంజలి అనే మహిళ ఆత్మహత్యకు కారకులైన టీడీపీ, జనసేన సోషియల్ మీడియా సైకోలను కఠినంగా శిక్షించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మంగళవారం ఓ ప్రకటన ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గీతాంజలి మరణం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న తన పేరిట ఇంటి పట్టా ఇచ్చారని, పిల్లల్ని చదివించుకోవడానికి అమ్మఒడి కూడా వస్తోందని పట్టలేని ఆనందం వ్యక్తం చేసిన ఆమెను ప్రతిపక్షాలకు చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు అనుచిత పోస్టులతో వేధించడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రతిపక్ష పార్టీల తీరును ఆయన తీవ్రంగా ఖండించారు.

గుత్తిలో సంతాపసభ



సంతాపం ప్రకటిస్తున్న దృశ్యం

గుత్తి: టీడీపీ, జనసేన సోషల్ మీడియాలో అసభ్యకంగా ట్రోల్స్ చేయడం, పోస్టులు పెట్టడం వల్లే తెనాలికి చెందిన గీతాంజలి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుందని వైఎస్సార్ సీపీ ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గుత్తిలోని అనంతపురం రోడ్డులో మంగళవారం గీతాంజలికి సంతాప సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆమెది టీడీపీ, జనసేన సోషల్ మీడియా మూకలు చేసిన హత్యేనన్నారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు దేవేంద్ర, గాదిలింగేశ్వర్(జగన్), కాశీ రావు, కోటేశ్వర రావు, వెంకటేశ్వర రెడ్డి, హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

తాడిపత్రిరూరల్: పట్టణంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు వైఎం జాన్సన్ ఆధ్వర్యంలో మంగళవారం దళిత క్రైస్తవులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుక ఓటు వేయాలని కోరారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడం, తాడిపత్రిలో విజయమే లక్ష్యంగా వారు ప్రచారం చేశారు.

వాహనాల తనిఖీ

గార్లదిన్నె: మండల కేంద్రం గార్లదిన్నెలో 44వ జాతీయ రహదారిపై మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వాహనాల్లో భారీ మొత్తంలో నగదు తరలించే అవకాశం ఉందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు.

రేపు ద్విచక్ర వాహన వేలం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలో ఉన్న సెబ్ స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్, ఎక్సైజ్ (సెబ్) కేసులో పట్టుబడిన ఒక ద్విచక్ర వాహనానికి గురువారం వేలం నిర్వహిస్తున్నట్లు సెబ్ సీఐ సునీత మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్నవారు రూ.1,000 డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వివరాలకు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గుత్తి: పట్టణంలోని కోట వీధిలో టెన్త్ మోడల్ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు మంగళవారం బహుమతులు అందజేశారు. వారం క్రితం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహిళా కమిటీ రాష్ట్ర సభ్యురాలు రుఖియా బేగం, గేట్స్ కాలేజీ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, హెచ్ఎం సుబహాన్ పాల్గొన్నారు.

బైక్ చోరీ

గుత్తి: పట్టణంలోని అనంతపురం రోడ్డులో సోమవారం రాత్రి ఫోటో స్టూడియో నిర్వాహకుడు మధుకు చెందిన పల్సర్ బైక్ చోరీకి గురైంది. పల్సర్ బైక్‌ను ఆయన స్టూడియో ముందు పార్క్ చేసి ఉంచాడు. అయితే గుర్తు తెలియని దొంగ బైక్‌ను అపహరించాడు. బైక్‌ను ఎత్తుకెళుతున్న దృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

భోగేశ్వరాలయంలో పూజలు

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎస్.మురళీధర్‌గుప్త ఆధ్వర్యంలో ఈఓ క్రిష్ణయ్య సమక్షంలో బుధవారం బాలాలయం కార్యక్రమాన్ని పురస్కరించుకుని వేదపండితులు దేవగుడి రామేశ్వరశర్మ, చంద్ర, అనిల్ మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా కలశస్థాపన, అభిషేక హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు సమన్వయకర్త పర్యటన

నార్పల: శింగనమల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు బుధవారం మండల కేంద్రం నార్పలతో పాటు దుగుమర్రి, నిలితోటిపల్లి, తుంపెర, నర్సాపురం, రంగాపురం, జంగంరెడ్డిపల్లి, ఎస్టీ కాలనీలో పర్యటించనున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్, మండల కన్వీనర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనతో పాటు అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.

నేడు ‘వైఎస్సార్ చేయూత’

యాడికి: మండల కేంద్రంలోని మార్కెట్‌లో బుధవారం ఉదయం 10గంటలకు వైఎస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సావిత్రి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారన్నారు. అలాగే మధ్యాహ్నం 2 గంటలకు పెద్దపప్పూరు మండలంలోని అశ్వర్థం క్షేత్రంలో ఉన్న వీఎల్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ‘ఆసరా’ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కవిత తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలన్నారు.

రంజాన్ మాసం ప్రారంభం

యల్లనూరు: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మంగళవారం ప్రారంభమైంది. వేకువజామున నుంచి ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

జామియా మసీదులో ఇఫ్తార్ విందు

యాడికి: పెద్దపప్పూరు మండల కేంద్రంలోని జామియా మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండల కోఆప్షన్ సభ్యుడు హాజీవలీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

‘ఫ్యాక్షన్ లేని సీమకథ’ చిత్రంపై ప్రచారం

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎక్స్‌ట్రా కరికులర్ యాక్టివిటీస్ వారు రాయలసీమ కుర్రాళ్లకు చెందిన ‘ఫ్యాక్షన్ లేని సీమకథ’ చలన చిత్ర ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్ర ప్రధాన కథానాయకుడు రాము వారి స్నేహితులు దినేష్, వినయ్, హర్ష, దర్శకుడు ఉత్తమ్, విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో టీజర్, స్నేక్ పిక్ బీటీఎస్ ఈవెంట్‌లో ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బాలక్రిష్ణ, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐఎస్ఎఫ్ సిబ్బంది కవాతు

యాడికి: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో శాంతియుత వాతావరణం ఏర్పాటు కోసం పెద్దపప్పూరు మండలంలో సీఐఎస్ఎఫ్ సిబ్బంది కవాతు నిర్వహించినట్లు ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని యాడికి రూరల్ సీఐ రోషన్ తెలిపారు. ఎస్ఐ శరత్‌చంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని పత్తికొండ రోడ్డులో మంగళవారం సెబ్ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. డ్రైవర్ వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నారు. సెబ్ సీఐ శివ సాగర్, ఎస్ఐ సునీల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో రోగాలు దూరం

గుత్తి: గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగాలు దరిచేరవని సీడీపీఓ ఢిల్లీశ్వరి అన్నారు. గుత్తిలోని ఎస్‌బీఐ కాలనీ, చాకలి వీధి ఏరియాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ నాగమణి, సూపర్‌వైజర్ నాగేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

పుట్లూరు: మండలకేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రియదర్శిని మండల సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధిలో ఆదర్శంగా నిలిచిన ముగ్గురు మహిళలను సన్మానించారు. ఏపీఎం వెంకటరామిరెడ్డి, మహిళా సంఘ మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

150 మందికి వైద్య సేవలు

యాడికి: మండలంలోని రామన్న గుడిసెలు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మందికి యాడికి పీహెచ్‌సీ డాక్టర్ పరమేశ్వర్ వైద్య సేవలు అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు.